## క్లుప్తంగా

### అనుమానాస్పద వ్యక్తులపై సమాచారమివ్వండి



మహిళా పోలీసులతో సమావేశమైన ఎస్‌ఐ శ్రీనివాసులు

**బత్తలపల్లి:** అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన మహిళా పోలీసులు, గ్రామ సచివాలయ పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వారిని కొట్టడం లాంటివి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పట్టుకొని తమకు సమాచారం ఇచ్చేలా చూడాలన్నారు. మహిళలపై జరిగే నేరాల గురించి సమాచారం అందించాలని సూచించారు. వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు.

### ఓటరు నమోదు చేయించండి

**తాడిమర్రి:** మండలంలోని గ్రామాల్లో ఓటు హక్కు లేని వారితో దరఖాస్తు చేయించాలని మండల సచివాలయాల కన్వీనర్ మల్లప్పగారి మధవరెడ్డి గ్రామ సచివాలయాల కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలను కోరారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులతో స్థానిక వీఆర్‌ఓను సంప్రదించాలని సూచించారు. విద్యార్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు నకళ్లు, రెండు ఫొటోలను తీసుకుని ఫారం 6తో దరఖాస్తు చేయించాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

### వర్షానికి నేలకొరిగిన అరటి చెట్లు



**తాడిమర్రి:** మండలంలోని కునుకుంట్ల గ్రామంలో మంగళవారం మిచాంగ్ తుపాన్ కారణంగా కురిసిన వర్షానికి సల్లాపురం బాలరమణారెడ్డి అనే రైతు అరటి తోటలో 25 చెట్లు నేలకు ఒరిగాయి. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు రైతు బాలరమణారెడ్డి 9 నెలల క్రితం తన 3 ఎకరాల పొలంలో 4,000 అరటి మొక్కలు నాటాడు. ప్రస్తుతం అరటి తోట గెలలతో కళకళలాడుతోంది. నెల రోజుల్లో కోత కోయాల్సి ఉంది. ఈ క్రమంలో కురిసిన వర్షానికి చెట్లు నేలకొరిగాయి. తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరాడు.

### వైద్య ఖర్చులకు సాయం



ఆర్థిక సాయం చేస్తున్న ఎంపీపీ ఆదినారాయణ

**ముదిగుబ్బ:** మండల పరిధిలోని సంకేపల్లి ఎంపీటీసీ మెంబర్ ఓబుళమ్మ కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. మంగళవారం ఎంపీపీ ఆదినారాయణ రూ.20 వేలను వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేశారు. అనంతపురంలో చికిత్స పొందుతున్న ఓబుళమ్మ దంపతులకు అందజేశారు.

### సమస్యలు పరిష్కరించాలి



ఎంఈఓకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ధర్మవరం అర్బన్:** మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి కోరారు. ధర్మవరం పట్టణంలోని ఎమ్మార్సీ ఎదుట మంగళవారం యూటీఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేసి ఎంఈఓ రాజేశ్వరికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పట్టణ అధ్యక్షుడు జింకా హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి సాయిగణేష్, నాయకులు లక్ష్మయ్య, రాంప్రసాద్, జిల్లా మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ బిల్లే రామంజినేయులు, బాలగొండ్ల ఆంజనేయులు, మేరివరకుమారి, నాగేంద్రమ్మ, లతాదేవి, ఆదిశేషు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ

**కదిరి అర్బన్:** కదిరి ఎంపీడీఓగా శ్రీకాంత్ చౌదరి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లాలో ఈఓఆర్‌డీగా పనిచేస్తూ పదోన్నతిపై ఆయన ఎంపీడీఓగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందిని సమన్వయ పరుచుకుని మండల అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

# నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగు



ధర్మవరంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



నల్లమాడ: కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

**ధర్మవరం:** నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించి ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 12వ వార్డు సచివాలయం వద్ద మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, చాంద్‌బాషా, సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, వార్డు కౌన్సిలర్ తొండమాల ఉమాదేవి, వార్డు ఇన్‌చార్జ్ తొండమాల రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా టీడీపీ నాయకులకు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్ విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, కౌన్సిలర్లు తొండమాల ఉమాదేవి, తీర్థాల రమణ, వార్డు ఇన్‌చార్జ్‌లు తొండమాల రవి, చాంద్‌బాషా, తోపుదుర్తి వెంకట్రాముడు, కోఆప్షన్ సభ్యులు ఖరీమ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రమాదేవి, సుబహాన్, ఎస్పీ బాషా తదితరులు పాల్గొన్నారు.

**1,612 కుటుంబాలకు రూ. 38.59 కోట్లు..**

**ఓడీచెరువు:** మండల పరిధిలోని తంగేడుకుంట సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో 1,612 కుటుంబాలకు రూ. 38.59 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సంక్షేమం కావాలంటే జగనన్నే రావాలి**

**తలుపుల:** దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు మళ్లీ కావాలంటే జగనన్నే రావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని పులిగుండ్లపల్లి గ్రామ సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు సుగుణమ్మ, శ్రీరామ్‌రెడ్డి సంక్షేమ క్యాలెండర్ బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పురుషోత్తంరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టోపీరమణ, అగ్రి బోర్డు చైర్మన్ చెన్న క్రిష్టారెడ్డి, సచివాలయ కన్వీనర్లు విష్ణుప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

**నల్లమాడ:** రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధి కోసం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. వంకరకుంట గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కుళ్లాయప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులు టీడీ విజయశేఖర్‌రెడ్డి, ఓబిరెడ్డి, అరవిందరెడ్డి, చిన్నాగప్ప, హైదరాబాద్ ఓబిరెడ్డి, కేశప్ప, పాపిరెడ్డి, బసిరెడ్డిపల్లి కేశవ గ్రామ వలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

**తనకల్లు:** మండల పరిధిలోని కోటపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కోటపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూ. 21 కోట్లు ఖర్చు చేసిందన్నారు. అనంతరం డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు రామచంద్రారెడ్డి, మునేనాయక్, ఈఓఆర్డీ ఆనందయ్య, కార్యదర్శి సంజన తదితరులు పాల్గొన్నారు.

**చిన్నచిగుళ్లరేవులో..**

**తాడిమర్రి:** మండలంలోని చిన్నచిగుళ్లరేవు గ్రామంలో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిగుళ్లరేవు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఆదెప్ప, ఎంపీటీసీ చంద్రబాబు, వెంకటరమణ, తలారి శ్రీనివాసులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



తలుపుల: సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



తాడమర్రి మండలం చిన్నచిగుళ్లరేవులో..



తనకల్లు మండలం కోటపల్లిలో...

# పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



జేకేపల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో మంచి మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జౌకలకొత్తపల్లి, మహమ్మదాబాద్, కస్సముద్రం గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019లో పుట్టపర్తి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి వచ్చిన మెజార్టీ కంటే ఈ సారి ఎక్కువగా మెజార్టీ సాధించడానికి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వ పాలకుల అవినీతిని, అన్యాయ పాలనను గుర్తు చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఏర్పడిన తర్వాత అమడగూరు మండల వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని గ్రామీణ ప్రాంతవాసులకు తెలియబర్చాలన్నారు. మండలంలో తారు రోడ్లు గతంలో ఏ ప్రభుత్వం వేయలేదన్నారు. గత ప్రభుత్వంలో మండల వ్యాప్తంగా కేవలం 200 ఇళ్లకు మించి ఇవ్వలేదని మన ప్రభుత్వంలో ఇప్పటికే 2 వేల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. నిర్మాణాలు పూర్తయిన వారికి వెంటనే బిల్లులు కూడా చెల్లిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి ప్రజాధనాన్ని జన్మభూమి కమిటీలకు దోచిపెట్టాడని, ఏ మాత్రం అభివృద్ధి చేయలేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నాయకులు, కార్యకర్తలు విభేదాలు పక్కనపెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పంచాయతీల వారీగా కార్యకర్తలు కష్టపడితేనే ఎక్కువ మెజార్టీ సాధించడానికి వీలుంటుందన్నారు. ఓటరు కార్డులో తప్పులున్న వారు, మార్పులు చేసుకునే వారు, ఇంతవరకూ ఓటరుకార్డు పొందని వారికి ఈ నెల 9 వ తేదీ వరకూ అవకాశం ఉందని, నాయకులంతా అలాంటి వారిని గుర్తించి ఓటరుకార్డు పొందేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషూరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, మండల పార్టీ పరిశీలకులు గంగాద్రి, డాక్టర్ సురేష్, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, నరసమ్మ, సునీత, ఎంపీటీసీలు జయమ్మ, లక్ష్మీదేవి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొట్టుస్వామి, నాయకులు నక్కల చిన్నప్ప, నాగరాజు, సిభక్తుల్లా, భాషా, రంగారెడ్డి, లోకేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, ఉత్తప్ప, మీసాల నాగరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులతో నేలకు నష్టం



మాట్లాడుతున్న ఏఓ శ్రీహరినాయక్

**తనకల్లు:** రసాయన ఎరువుల వాడకం నేలకు నష్టమని ఏఓ శ్రీహరినాయక్ అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి ప్రకృతి ప్రసాదించిన వనరులలో నేల ప్రధానమైనదన్నారు. రైతులు ఇష్టానుసారంగా రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారానికి తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, సేంద్రియ ఎరువుల వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. సేంద్రియ ఎరువుల వల్ల భూసారం పెరగడమే కాకుండా పంట దిగుబడి కూడా అధికంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో వీఎస్‌ఏ మహేష్, రైతు సంఘం నాయకులు రమణ, శివన్న, పలువురు రైతులు పాల్గొన్నారు.

# కులగణనతో మరింత సంక్షేమం



కదిరిలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీహరిబాబు

**నల్లచెరువు:** ప్రభుత్వ సంక్షేమ ఫలాలను మరింత పారదర్శకంగా అందించేందుకు కులగణన సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శకుంతల అన్నారు. స్థానిక మండ పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు సామాజిక న్యాయం చేయాలన్నదే కుల గణన ముఖ్య ఉద్దేశమన్నారు. సర్వే ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్ నాయక్, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**కులగణనపై సమీక్ష**

**తలుపుల:** స్థానిక ఎంపీపీ చాంబర్‌లో ఎంపీపీ రఫినాయక్ అధ్యక్షతన కులగణనపై సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కులగణనపై సర్వే ఎలా చేయాలి అనే విషయాలపై సచివాలయ సిబ్బందికి ఈఓపీఆర్డీ శకుంతల అవగాహన కల్పించారు.

**ఎన్పీకుంట:** ఈ నెల 9 నుంచి చేపట్టే కుల గణనపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీడీఓ ఆదినారాయణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సచివాలయాల పరిధిలో కుల గణన పక్కాగా చేట్టాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి బాలాజీ, ఈఓఆర్డీ మనోహర్, పలువురు నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కులగణన పక్కాగా చేపట్టాలి**

**కదిరి టౌన్:** కుల గణన పక్కాగా చేపట్టాలని కదిరి మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. మంగళవారం కదిరి మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**నల్లమాడ:** కులగణన కార్యక్రమాన్ని మండలంలో పక్కాగా చేపట్టాలని వక్తలు సూచించారు. కులగణనపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో కుల సంఘాల నాయకులతో చర్చించి ఏమాత్రం తేడాలు లేకుండా పూర్తీ సమాచారంతో కులగణన చేయాలని అధికారులు, నాయకులు సూచించారు. ఎంపీడీఓ కొండన్న, డిప్యూటీ తహసీల్దార్ (రీ సర్వే) మల్లికార్జున, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ కే. సూర్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రసూల్, సర్పంచ్ భారతి, నాయకులు బాలాజీనాయుడు, నాగరాజునాయుడు, కమలాకర్ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**పకడ్బందీగా నిర్వహించాలి**

**కనగానపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ అలివేలమ్మ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కుల గణన కార్యక్రమంపై స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో తొలిసారిగా కుల గణన కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. ఈ నెల 9 నుంచి జరిగే సర్వేలో సచివాలయ సిబ్బందితో పాటు గ్రామ వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల వివరాలను సేకరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రమాదేవి, ఎంఈఓ అరుణమ్మ, ఈఓఆర్డీ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు సమావేశం**

**బత్తలపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమగ్ర కులగణనకు కుల సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తగు సూచనలు, సలహాలు అందజేయాలని ఎంపీడీఓ సాయిమనోహర్ కోరారు. నేడు (బుధవారం) ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ, తహసీల్దార్ నేతృత్వంలో సమగ్ర కులగణనపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# 'ఆడుదాం ఆంధ్ర' అద్భుతం



క్రీడా సామగ్రి ప్రదర్శిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసుకొచ్చే ఉద్దేశంతో చేపట్టనున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం అద్భుతమైందని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కరుణాకర్, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డితో కలిసి మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో 5 రకాల క్రీడా సామగ్రిని ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసుకొచ్చేందుకు క్రీడలు బాగా ఉపయోగపడతాయన్నారు. వీలైనంత ఎక్కువ మంది పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

**కిట్ల పంపిణీ**

**అమడగూరు:** 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు సంబంధించి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఇప్పటివరకూ గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకున్న మేరకు సంబంధిత క్రీడలకు పరికరాలు మండలానికి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కిట్లను ఆయా గ్రామ సచివాలయాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, తహసీల్దార్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి



మాట్లాడుతున్న సుబ్బారావు

**ధర్మవరం అర్బన్:** భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మవరం కోర్టులో న్యాయవాదులు మూడురోజులపాటు విధులను బహిష్కరించారు. సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ స్థిరాస్తి విషయంలో తగాదాలు తలెత్తితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధి నుంచి తప్పించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లాస్థాయి ట్రిబ్యునల్‌కు అప్పగిస్తారన్నారు. అప్పీలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణపై ఆధారపడి ఉంటాయన్నారు. న్యాయ నిపుణులతో సంప్రదించకుండా, ప్రజాభిప్రాయం లేకుండా రూపొందించిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైతు సంఘం నాయకుల ఆందోళన

**తనకల్లు:** మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకల్లు మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రమణ, శివన్న, వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

**నిరసన**

**నల్లచెరువు:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని 32 మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సతీమణి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న సుప్రియ

**ముదిగుబ్బ:** మండల పరిధిలోని ఇరికిరెడ్డిపల్లికి చెందిన బాలుడు అనే వ్యక్తికి మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ రూ.20 వేల ఆర్థిక సాయం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో బాలుడు కుమారుడు రాజు తీవ్రంగా గాయపడి బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. ఆ గ్రామానికి చెందిన బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు ఎమ్మెల్యేకు సమాచారం అందించారు. స్పందించిన కేతిరెడ్డి సతీమణి బాధితుని తండ్రికి ఎమ్మెల్యే స్వగృహంలో ఈ మొత్తాన్ని అందజేశారు.

### హౌసింగ్ సమస్యలు పరిష్కరిస్తాం

**అమడగూరు:** ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణాల్లో ఉన్న జగనన్న ఇళ్లలో ఏవేని సమస్యలున్నా పరిష్కరిస్తామని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషూరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీల్లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు మహమ్మదాబాద్, 7న చినగానిపల్లి, 8న గుండువారిపల్లి, 9న తుమ్మల, 10న జేకేపల్లి, 11న పూలకుంటపల్లి, 12న చీకిరేవులపల్లి, 13న కసముద్రం, 14న అమడగూరు గ్రామ పంచాయతీల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

### ట్రైనీ డీఎస్పీగా పృథ్వీతేజ

**ముదిగుబ్బ:** మండల పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ట్రైనీ డీఎస్పీగా పృథ్వీతేజ బాధ్యతలు చేపట్టారు. అనంతరం సానేవారిపల్లిలో పర్యటించారు. సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో శాంతి భద్రతల గురించి ఆరా తీశారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పండ్ల తోటల్లో యాజమాన్యం చేపట్టండి



**బత్తలపల్లి/ముదిగుబ్బ:** తుపాను నేపథ్యంలో కూరగాయలు, పండ్లతోటల్లో యాజమాన్య పద్ధతులు చేపట్టాలని ధర్మవరం ఉద్యాన అధికారిణి బి.అమరేశ్వరి తెలిపారు. చేపట్టాల్సిన పద్ధతులపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఆ మేరకు..

**కూరగాయలు..**

- పొలంలో నిలిచిన నీటిని త్వరగా బయటకు తొలగించాలి. వర్షాలు ఆగిన వెంటనే 19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలను పంటపై పిచికారీ చేయాలి
- ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా మెటలాక్సిల్ 0.5 గ్రాములు+మాంకోజెబ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్లో పోయాలి.
- ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బెండాజిమ్ 1 గ్రాము లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- బాక్టీరియా ఆకుమచ్చ తెగులు , కానోఫోరా కొమ్మ కుళ్లు తెగులు ఆశించకుండా 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్+ 1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపిన ద్రావణం పిచికారీ చేయాలి.

**చీనీ, నిమ్మలో..**

- బంక తెగులు వ్యాప్తి నివారణకు ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపిన ద్రావణం కొమ్మలు బాగా తడిచేలా పిచికారీ చేయాలి.
- బాక్టీరియా తెగులు నివారణకు 10 లీటర్ల నీటిలో 30 గ్రాములు కాపర్ ఆక్సీ క్లోరైడ్+ 1గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి 2 వారాల వ్యవధిలో 2 సార్లు వేయాలి.

**అరటి..**

- సిగటోకా ఆకు మచ్చ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 మిల్లీ లీటరు.. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- దుంపలు కుళ్లిపోకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి మొదలు చుట్టూ తడపాలి.

**బొప్పాయి..**

- పసుపు రంగులోకి మారడం, కాండం కుళ్లు వంటి లక్షణాలు ఉంటే రెడోమిల్ 2.0 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్కల మొనల్లో పోయాలి.
- ఈగను దూరం చేసేందుకు మిథైల్ యూజినాల్ ఎరలను ఎకరాకు 10–15 చొప్పున ఏర్పాటు చేయాలి.